## పలు కుటుంబాలకు హరీశ్‌రావు పరామర్శ

రాఘవాపూర్‌లో దేవదాసు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట, జనవరి 5: సిద్దిపేట నియోజక వర్గంలోని పలువురు కుటుంబాలను ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆదివారం పరామర్శించారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీ విద్యార్థి దేవదాస్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా అతడి కుటుంబ సభ్యులను, సిద్దిపేట పట్టణానికి చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు విశ్వనాథ మల్లేశం కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టణంలోని ఒకటో వార్డు లింగారెడ్డిపల్లికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు చంద్రం కోడలు, అదే గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు తిరుపతిరెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాలను, సిద్దిపేట పట్టణం చెందిన మున్సిపల్ కాంట్రాక్టర్ వెంకటస్వామితల్లి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. హరీశ్‌రావు వెంట మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్, సుడా మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు బ్రహ్మం, అక్తర్ పటేల్, గ్యాదర్ రవీందర్, నాయకులు చందర్‌రావు, పాల సాయిరామ్, సికిందర్, మహేశ్, బాలయ్య, రంగయ్య ఉన్నారు.

## సిరిచందనకు అభినందనల వెల్లువ

సిరిచందనను అభినందిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

హరీశ్‌రావుకు గోదా కల్యాణం ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయ నిర్వాహకులు, అర్చకులు

అయ్యప్ప స్వాములతో కలిసి భిక్ష చేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

డాక్టర్ స్వామిని అభినందిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట, జనవరి 5: ఇటీవల హనుమకొండలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో షాట్‌పుట్ విభాగంలో మూడో స్థానం నిలిచి కాంస్య పతకం సాధించిన సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మెటిపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి సిరిచందనను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే ఎమ్మెల్యే హరీశ్‌రావు అభినందించారు. ఆదివారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిరిచందన తల్లిదండ్రులు ఎమ్మెల్యే హరీశ్‌రావును కలిశారు. ఈ సందర్భంగా క్రీడల్లో రాణించిన విద్యార్థిని హరీశ్‌రావు సన్మానించారు.

**హరీశ్‌రావుకు ఆహ్వానం**

సిద్దిపేట పట్టణంలోని గణేశ్‌నగర్ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా ఈనెల 12 నుంచి జరిగే గోదా కల్యాణానికి హాజరుకావాలని ఆలయ నిర్వాహకులు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుకు కోరారు. ఆదివారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన్ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

**భిక్ష చేసిన హరీశ్‌రావు**

సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సు నివాసంలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు. అనంతరం అయ్యప్పస్వాములతో కలిసి భిక్ష చేశారు. రాష్ట్ర డెంటల్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సిద్దిపేట పట్టణానికి చెందిన ప్రముఖ దంత వైద్యుడు డా.స్వామిని ఎమ్మెల్యే హరీశ్‌రావు అభినందించారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వామికి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. వైద్యులు సతీశ్, రమేశ్, పాల్గొన్నారు.

## పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తా

సిద్దిపేట/సిద్దిపేట టౌన్,జనవరి 5 : పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు.సిద్దిపేట జిల్లా పద్మశాలీ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పద్మశాలీల సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.కార్యక్రమంలోమున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు,పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కస్తూరి సతీశ్,నేతలు బూర మల్లేశం,భిక్షపతి, ముది గొండ శ్రీనివాస్,డాక్టర్ స్వామి,రాజేశం, రమేశ్,మల్లేశం,బాల్‌రాజు పాల్గొన్నారు.

## నిషేధిత చైనా మాంజాలు విక్రయిస్తే చర్యలు

చేర్యాలలో పతంగుల షాపును తనిఖీ చేస్తున్న ఎస్సై నీరేశ్

చేర్యాల, జనవరి 5: సంక్రాంతి పర్వదినం నేపథ్యంలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చేర్యాల ఎస్సై నీరేశ్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని పతంగుల(కైట్స్) షాపులను పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ నైలాల్, సింథటిక్ దారాలతో తయారు చేసే చైనా మాంజాలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు కూడా ప్రమాదం పొంచి ఉందన్నారు. రోడ్లపై బైక్‌లపై వెళ్లే వారికి ప్రమాదవశాత్తు చైనా మాంజా మెడకు, కాళ్లకు తట్టుకొని చనిపోయే ప్రమాదం ఉందన్నారు. షాపుల్లో ఎవరైనా చైనా మాంజాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని సూచించారు.

**సిద్దిపేటలో..**

సిద్దిపేట టౌన్,జనవరి 5 : మనుషులు, పక్షుల ప్రాణాలకు ప్రమాదం తలపెడుతున్న చైనా మంజాపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. సిద్దిపేట టూటౌన్ పరిధిలోని పతంగుల దుకాణాలను సీఐ ఉపేందర్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీలు చేప్పట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ నిషేధిత చైనా మంజాలు విక్రయించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సై రాజేశం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సింహారెడ్డి సేవలు మరువలేనివి

నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

వర్గల్,జనవరి5: కన్నెబోయిన నర్సింహారెడ్డి సేవలు మరువలేనివని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాపరెడ్డి,మాజీ ఎంపీపీ నిమ్మరంగారెడ్డి అన్నారు. ఆదివారం వర్గల్ మండలం నెంటూర్‌లో మృతిచెందిన నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, మండల విద్యా కమిటీ మాజీ డైరెక్టర్ రాఘవరెడ్డి,మాజీ ఎంపీటీసీ శ్యామలాసాదుల్లాగౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొండల్‌గౌడ్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## పండుగ సాయన్న సేవా పురస్కారం అందుకున్న ప్రశాంత్

సిద్దిపేట అర్బన్, జనవరి 5 : హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో సిద్దిపేటకు చెందిన పడిగె ప్రశాంత్‌కు రాష్ట్ర స్థాయి పండుగ సాయన్న సేవా పురస్కారం లభించింది. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల తరపున పోరాటం చేసిన మహాయోధుడు పండుగ సాయన్న పేరు మీద తనకు అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ముదిరాజు నాయకులు రాజు, సుధాకర్, పాండు, నారాయణ, శివ పాల్గొన్నారు.

# పల్లెల్లో కుంటుపడుతున్న అభివృద్ధి

మర్మాముల గ్రామ పంచాయతీ కార్యాలయం

అదనపు బాధ్యతలు అప్పగించవద్దని ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు(ఫైల్)

- గ్రామాల్లో పత్తా లేని 'ప్రత్యేక' అధికారులు
- పంచాయతీలకు ముఖం చాటేస్తున్న వైనం
- పంచాయతీ కార్యదర్శులకు పెరిగిన పనిభారం

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 5: గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం గతేడాది జనవరి 31న ముగిసింది. గ్రామ పరిపాలన కోసం ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. ఫిబ్రవరి 2వతేదీన ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు స్వీకరించిన వివిధ శాఖల అధికారులు తమశాఖల విధులకే పరిమితమవుతూ గ్రామ పంచాయతీలకు ముఖం చాటేస్తున్నారు. కొన్ని గ్రామాలను కొంత మంది ప్రత్యేకాధికారులు ఒక్కసారి కూడా సందర్శించిన దాఖలాలు లేవు. దీంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడుతున్నది. ఉమ్మడి మద్దూరు మండలంలో 23 గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. ఒక్కో ప్రత్యేక అధికారికి మూడు నుంచి నాలుగు గ్రామాలను అప్పగించింది. గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సి ఉన్నప్పటికీ ఆదిశగా ఏ ఒక్క ప్రత్యేకాధికారి ప్రయత్నాలు చేయడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక గ్రామాల ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.

**కుంటుపడుతున్న గ్రామాల అభివృద్ధి..**

గ్రామ పంచాయతీలకు సర్పంచ్‌లు లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుంది. గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయి. పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. దీంతో గ్రామాలు కంపుకొడుతున్నాయి. అంతర్గత రోడ్లు దెబ్బతినడంతో పాటు మురుగు కాల్వలు లేక మురుగు రోడ్లపై ప్రవహిస్తుండడంతో ప్రజలు అనారోగ్యాలపాలవుతున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు ముందుకుసాగడం లేదు. గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నా జిల్లా పంచాయతీ అధికారులు సైతం తమకేం పట్టనట్లు వ్యవహరిస్తుండడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడి**

గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేక పంచాయతీ కార్యదర్శులకు పనిభారం పెరిగింది. గ్రామాలకు నియమించిన ప్రత్యేకాధికారులు నెలకు ఒకసారి కూడా పంచాయతీలకు రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు అన్నీతామై విధులు నిర్వర్తిస్తున్నారు. దీనికి తోడు పంచాయతీల్లో నిధుల కొరత ఏర్పడడంతో గ్రామాల్లో అత్యవసర పనుల కోసం పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అరకొరగా ఉన్న నిధుల వినియోగం కోసం ప్రత్యేకాధికారితో కలిసి పంచాయతీ కార్యదర్శులకు జాయింట్ చెక్‌పవర్ ఇవ్వడంతో చెక్కులపై సంతకం చేసేందుకు ప్రత్యేకాధికారులు ససేమిరా అంటుండడంతో పంచాయతీ కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు.గ్రామ పంచాయతీల పనులకు తోడు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల సర్వేతో పాటు వివిధ సర్వేలు, ప్రత్యేక కార్యక్రమాలు అప్పగించడంతో పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. కొంతమంది పంచాయతీ కార్యదర్శులు మానసికంగా ఒత్తిడికిలోనై రోడ్డు ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. సక్రమంగా విధులు నిర్వర్తించని ప్రత్యేకాధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**పనిభారం పెరిగింది**

పంచాయతీ పాలకవర్గాలు లేక పంచాయతీ కార్యదర్శులకు పనిభారం పెరిగింది. తమ పంచాయతీల పనులతో పాటు అన్ని పనులు మాకే అప్పగించడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నాం. గ్రామ పంచాయతీల్లో పైసలు లేకపోవడం వల్ల తమ సొంతడబ్బులు ఖర్చు చేసి గ్రామాల్లో సమస్యలను పరిష్కరిస్తున్నాం. ఒక్కో పంచాయతీ కార్యదర్శికి రెండు నుంచి మూడు గ్రామాలు కేటాయించడంతో పనిభారం పెరిగింది. దీనికితోడు ప్రభుత్వం సర్వేల పేరుతో తమకు అదనపు పనులు అప్పగించడంతో తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నాం. పనిఒత్తిడి వల్ల కుటుంబాలకు సమయం కేటాయించలేని పరిస్థితి ఉంది. పంచాయతీ కార్యదర్శులకు అదనపు పనులు అప్పగించవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

**-గడ్డం రాజు, పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ జిల్లా కోశాధికారి, సిద్దిపేట జిల్లా**

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా పరామర్శ

కూటిగల్‌లో మన్నె ఐలయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 5: ధూళిమిట్ట మండలంలోని కూటిగల్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జల్లి సిద్దయ్య మామ మన్నె ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం గ్రామంలో జరిగిన దశదినకర్మకు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై ఐలయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ధూళిమిట్ట మండల అధ్యక్షుడు మంద యాదగిరి, మాజీ సర్పంచ్‌లు దోమ బాలమణిబాలకృష్ణ, నల్ల నిర్మలా మహేందర్, బీఆర్ఎస్ నాయకులు వలబోజు నారాయణ, సిరిగిరి ఉప్పలయ్య, ధరావత్ నిమ్మనాయక్ ఉన్నారు.

## పేదలకు దుప్పట్ల పంపిణీ

పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఆలయ నిర్వాహకులు

గజ్వేల్, జనవరి 5: స్వామి సుందర చైతన్యానంద పుట్టినరోజు సందర్భంగా ఆదివారం శ్రీమురళీకృష్ణ ఆలయంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. స్వామిసుందర జన్మదినం సందర్భంగా ఆలయంలో వివిధ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రామచంద్రం, కార్యదర్శి వెంకటేశం, మెట్‌రాములు, అత్తెల్లి లక్ష్మయ్య, శివకుమార్, దారా రామచంద్రం, ఆంజనేయులు, కాశీనాథం, శ్రీను పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మద్దూరు(ధూళిమిట్ట): అవగాహన కల్పిస్తున్న ఏఎస్సై విజయ్‌కుమార్

సిద్దిపేటటౌన్: వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న సీఐ వాసుదేవరావు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 5: రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మద్దూరు ఏఎస్సై విజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం మద్దూరు మండలంలోని లద్నూర్‌లో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై గ్రామస్తులకు పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించడంతో పాటు సీటుబెల్ట్ పెట్టుకోవాలన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే ప్రమాదాల బారిన పడతారని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

**సిద్దిపేటలో...**

సిద్దిపేట టౌన్,జనవరి 5 : వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సిద్దిపేట వన్‌టౌన్,టూటౌన్ సీఐలు వాసుదేవరావు,ఉపేందర్ సూచించారు.రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సిద్దిపేట పాత బస్టాండ్,రాజీవ్‌రహదారి,కేసీఆర్‌నగర్ వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై ఆదివారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్రీజర్ బహూకరణ

మున్సిపల్‌కు ఫ్రీజర్‌ను మంత్రి ప్రభాకర్ ద్వారా బహూకరిస్తున్న విద్యార్థులు

హుస్నాబాద్‌టౌన్, జనవరి 5: సమాజానికి మేలుచేసేందుకు తాము సైతం అని నిరూపించారు హుస్నాబాద్ 1990 టెన్త్ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు. దాదాపు 80 వేల విలువగల ఫ్రీజర్‌ను మున్సిపాలిటీకి ఆదివారం బీసీ సంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ చేతులమీదుగా అందించారు. కొన్నేండ్లుగా తోటి విద్యార్థులకు సహాయం అందిస్తున్న వీరు సమాజానికి ఉపయోగపడే పనిని సైతం నిర్వహించేందుకు ముందుకు వచ్చారు. ఇందులో భాగంగానే మున్సిపల్‌కు ఫ్రీజర్‌ను అందించినట్లు విద్యార్థులు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్,1990 టెన్త్ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు గాలిపల్లి రమణ్‌బాబు, ప్రతాపగిరి శ్రీనివాస్, పిట్టల రమేశ్, తాజ్‌పాషా, పద్మనాభం, గాజుల మహేశ్, జెరిపోతుల సంజీవ్, సుద్దాల వెంకన్న, ఆంజనేయులు, సత్యం పాల్గొన్నారు.

## జూదం స్థావరంపై దాడి.. ఐదుగురు అరెస్ట్

సిద్దిపేట అర్బన్, జనవరి 5 : జూదం స్థావరంపై దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సంఘటన ఆదివారం సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. త్రీటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట పట్టణంలోని తెలంగాణ ధర్మకాంట పక్కన కొంతమంది జూదం ఆడుతున్నారన్న సమాచారంతో సిద్దిపేట టాస్క్‌ఫోర్స్, త్రీ టౌన్ పోలీసులు దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్ద నుంచి రూ.2,730, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కరాటే పోటీలో సత్తాచాటిన దుబ్బాక విద్యార్థులు

బంగారు పథకాలతో దుబ్బాక విద్యార్థులు

దుబ్బాక, జనవరి5: రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో దుబ్బాక విద్యార్థులు సత్తా చాటారు. 14 మంది విద్యార్థులు బంగారు పథకాలు సాధించినట్లు యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం మెదక్‌లోని జీకే గార్డెన్‌ల్ రాష్ట్రస్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్‌కు చెందిన ఐశ్వర్య, వర్షిణి, విహాన్, లచ్చపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన లక్షిత, అర్చన, చరణ్, భవ్యశ్రీ, అక్షిత, అక్షయ, దుబ్బాక సరస్వతి గ్లోబుల్ పాఠశాలకు చెందిన రిషిక్, భరద్వాజ్, గాయత్రి, వివేకానంద విద్యాలయానికి చెందిన మనశ్విన్, హర్షవర్ధన్, శ్రేయన్ ప్రతిభ కనబర్చి బంగారు పథకాలు సాధించారని ఆయన తెలిపారు.

## కొమురవెల్లిలో భక్తుల సందడి

గంగరేగు చెట్టు వద్ద భక్తుల సందడి

ఆలయ ముఖమండపం వద్ద అర్చనలు చేస్తున్న భక్తులు

చేర్యాల, జనవరి 5: కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో కొమురవెల్లికి చేరుకొని మల్లన్నను దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. శివసత్తుల పూనకాలు, ఒగ్గు డోలు విన్యాసాల మధ్య మహిళలు బోనాలు తీసుకువెళ్లి మల్లన్నస్వామికి నైవేద్యంగా సమర్పించారు. భక్తులు గంగరేగు చెట్టు వద్ద పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. గుట్టపైన ఉన్న రేణుకాఎల్లమ్మతల్లిని భక్తులు దర్శించుకొని మొక్కులు సమర్పించారు. 15వేల మందికిపైగా భక్తులు మల్లన్నను దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. భక్తుల తాకిడితో ఆలయ పరిసరాలు మల్లన్న నామస్మరణతో మార్మోగాయి.

## కథారచనలో అర్జున్‌పట్ల విద్యార్థికి బహుమతి



ఉపాధ్యాయుడు రామచంద్రమూర్తి,విద్యార్థి విష్ణువర్ధన్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

చేర్యాల, జనవరి 5: శ్రీవాణి సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల కథా రచన పోటీలో చేర్యాల మండలంలోని అర్జున్‌పట్ల ఉన్నత పాఠశాలలో చదువుతున్న టి. విష్ణువర్ధన్ తన గురువు రామచంద్రమూర్తి శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు కాసర్ల నరేశ్‌రావు, ఎర్రోజు వెంకటేశ్వర్లు చేతుల మీదుగా విష్ణువర్ధన్ బహుమతి అందుకున్నాడు. గురువు రామచంద్రమూర్తిని సన్మానించారు. విష్ణువర్ధన్‌ను పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్‌రావుతోపాటు ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రభుత్వ విధానాలతోనే నష్టాల్లోకి విద్యుత్ సంస్థలు

మాట్లాడుతున్న ఈఈఐఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి సుదీప్‌దత్

సిద్దిపేట అర్బన్, జనవరి 5 : ప్రభుత్వ విధానాలతోనే విద్యుత్ సంస్థలు నష్టాల్లోకి వెళ్తున్నాయని, వాటిని సాకుగా చూపి విద్యుత్ రంగాన్ని ప్రైవేట్ పరం చేయడానికి మోదీ సర్కార్ ప్రయత్నాలు చేస్తున్నదని ఈఈఐఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి సుదీప్‌దత్ ఆరోపించారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని విపంచి కళానిలయంలో రెండో రోజు తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్‌ను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడానికి ప్రీపెయిడ్ మీటర్లను ప్రభుత్వం తీసుకువచ్చిందని, డబ్బులను ప్రైవేట్ సంస్థలతో వసూలు చేయిస్తుందని, తర్వాత విద్యుత్ సంస్థను ప్రైవేట్ పరం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. సీఐటీయూ నాయకులు, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## అబాకస్‌తో ప్రతిభ వెలికితీత

విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

సిద్దిపేట అర్బన్, జనవరి 5 : సిద్దిపేట పట్టణంలో విశ్వం అబాకస్, వేదిక్ మ్యాథ్స్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాలోని 35 పాఠశాలల నుంచి సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 30 మంది విద్యార్థులు విజేతలుగా ప్రథమ, ద్వితీయ బహుమతులతో ఎంపికయ్యారని, వీరందరూ ఫిబ్రవరి 2న స్టేట్ లెవెల్‌లో పాల్గొంటారని ఎడ్యుకేషన్ టెక్ రీజినల్ హెడ్ వినాయక్ తెలిపారు. విశ్వం టీమ్ సభ్యులు లక్ష్మి, నారాయణ, మహేశ్, రాహుల్, శివ, సాయి, స్రవంతి, లక్ష్మీనరసయ్య, ఉమారాణి, సురేందర్, సాగర్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

భూంపల్లిలో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బక్కి వెంకటయ్య

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జనవరి 5 : అక్బర్‌పేట-భూంపల్లి మండలం భూంపల్లిలో ఇటీవల కర్మ భారతమ్మ, సుక్క ఎల్లవ్వ మృతి చెందారు. ఆదివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కథల మల్లయ్యను పరామర్శించి ఆరోగ్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అయితం శ్రీనివాస్, నాయకులు కిషన్, మహేశ్, నర్సయ్య, సాయి, సందీప్, సంతోష్, సత్యనారాయణ ఉన్నారు.

## పెందోట బాలసాహిత్య పీఠం కృషి అభినందనీయం

సిద్దిపేట టౌన్,జనవరి 5 : పెంతోట బాల సాహిత్య పీఠం కృషి అభినందనీయమని రచయితలు,కవులు కొనియాడారు.సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఆదివారం పెందోట బాలసాహిత్యం పీఠం బాలసాహిత్య సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ నరేశ్ మాట్లాడుతూ..బాలసాహిత్య పీఠం అధ్యక్షుడు పెందోట వెంకటేశ్వర్లు చేస్తున్న కృషి బాల కవులను బాల రచయితలుగా తయారు చేసే విధంగా ఉందన్నారు. అనంతరం 2024 కవితల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో కవులు చంద్రయ్య,రాజమౌళి,బాల కిషన్,దుర్గయ్య పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

గజ్వేల్, జనవరి 5: పాత పెన్షన్ ఉద్యమ నేపథ్యంలో కేంద్ర ఉద్యోగుల మీద యూపీఎస్ పేరుతో కొత్త నాటకానికి తెరలేపిందని సీపీ